# REVIEW 8

## Lesson 48

### సుబ్బారావు అరిచాడు

### SUBBARAO SHOUTED

రాము : మోహన్! తొందరగా రా! నిన్న చేసినట్లు ఇవ్వాళ గూడా ఆలస్యం చెయ్యకు. ఆలస్యం అయినకొద్దీ నాకు బస్సులు దొరకవు.

Mohan! Come quickly. Don't delay today as you did yesterday. I will not get the buses if it is delayed further.

మోహన్ : వెళ్ళిన పని పూర్తి కాకుండా ఎలా వస్తాను? నేను వచ్చేసరికి ఎనిమిది గంటలు కావచ్చు.

How can I come without finishing my work? It may be eight o'clock by the time I return.

రాము : ఆలస్యం అయితే మా నాన్నగారు అరుస్తారు. నిన్న గూడా అరిచాడు.

My father will scold me if I go late. He did the same yesterday too.

| | |
|---|---|
| మోహన్ : అరిచారు అని ఈ ఊళ్లో అంటే పరవాలేదు. విశాఖపట్నంలో అంటే కొడ్తారు. | You can say *arichæru* in this town. But if you use it in Visakhapatnam, they will beat you. |
| రాము : ఎందుకు? | Why? |
| మోహన్ : అక్కడ అరుస్తున్నాడు అంటే కుక్కలాగా మొరుగుతున్నాడని అర్థం. | There *arustunnāḍu* means barking like a dog. |
| రాము : 'అరవటం' అని ఇక్కడ అందరూ అంటారు గదా! నిన్న వచ్చిన మీ స్నేహితుడు నీతో మాట్లాడ్తూ ఉండ–గా విన్నాను. అతను 'సుబ్బారావు అరిచాడు' అన్నాడు. | Everybody uses the word *aravaṭam* here. I heard when your friend, who came yesterday, was saying it. He said *'subbarao arichæḍu.'* |
| మోహన్ : అవును. గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో ఈ మాటలకు మొరగటం అని అర్థం. తక్కిన జిల్లాలలో తిట్టటం అని పెద్దగా మాట్లాడటం అని అర్థం. | Yes, this word, in Godavari and Vishakhapatnam districts, means barking. In the other districts it means 'scolding' or 'talking loudly' or 'shouting.' |
| రాము : గమ్మత్తుగా ఉందే! | It looks funny! |
| మోహన్ : అవును. అలాగే 'కంగారు' అనే మాట ఉంది. | Yes. Similarly the word *kangāru.* |
| రాము : దానికి గూడా రెండర్థాలున్నాయా? | Does it also have two meanings? |
| మోహన్ : అదే చెప్పబోతున్నాను. గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో కంగారు అంటే తొందర అని అర్థం. గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఈ మాటకు *confusion* అని అర్థం. | That's what I am going to tell you. *kangāru* in Godavari and Vishakhapatnam districts means 'haste' *(toMdara).* It means 'confusion' in Krishna and Guntur districts. |

| | | |
|---|---|---|
| రాము | : ఇటువంటి మాటలు ఇంకా ఉన్నాయా? | Are there any more such words? |
| మోహన్ | : చాలా వున్నాయి. | There are many. |
| రాము | : నిన్న పరీక్ష రాస్తున్నప్పుడు కంగారు పడ్డాను అని అతనే అన్నాడు. అతను సరీగ్గా పరీక్ష రాసినట్లులేడు. | He himself said yesterday that he was confused during the examination time. It seems he did not answer properly. |
| మోహన్ | : అవును. అడుగో గోపి వస్తున్నట్లున్నాడు. ఇక నేను వెళ్ళాల్సిన పని లేదు. | Yes! Look there! It seems Gopi is coming. Now I don't have to go (There is no need for me to go.) |
| గోపి | : మోహన్! నువ్వెంత ఎక్కువ మాట్లాడ్తావో అంత తక్కువ పని చేస్తావురా! | Mohan! You work so little and talk so much. |
| మోహన్ | : నేను బయల్దేరి చాలాసేపు అయిందిరా! ఇంతలో వీడితో ఏదో మాట్లాడ్తూ ఆగాను. | I started long ago. But I stopped as I was talking to him. |
| గోపి | : చేస్తాను అని చెప్పిన పని ఒకటి గూడా చెయ్యవు గదా! నువ్వు వచ్చేటట్లు లేవు అనుకొని నేనే వచ్చాను. | You don't do a single thing which you promise to do. I came because I thought you would not come any more. |
| మోహన్ | : వేణును పిలిచి వచ్చావా? | Did you call Venu while coming? |
| గోపి | : నేను వెళ్ళేలోగా వాడు ఎక్కడికో పోయాడు. | He went away some where by the time I reached there. |
| మోహన్ | : వాణ్ణి తీసుకురాకుండా నువ్వు ఒక్కడివే వస్తే ఎట్లా. | What is the use if you come alone without him? |

గోపి : పరవాలేదు. నిన్న వాడికి చెప్పని లెక్కలు నాకు చెప్పు. నేను నేర్చుకున్న లెక్కలు వాడికి చెప్పి నేను నేర్చుకోని లెక్కలు వాడి దగ్గర నేర్చుకుంటాను. — Doesn't matter! Teach me the sums you didn't teach him yesterday. I will teach him the sums I learn and I will learn the sums from him which I haven't.

మోహన్ : అలాగే. — Okay.

గోపి : రేపటినించీ నేనూ వేణూ యిక్కడికి రాదలచుకున్నాం. — Venu and I decided to come here from tomorrow onwards.

## EXERCISES

**a.** Fill up the blanks with the adjectival participles (in suitable tenses) of the verbs given in the parentheses.

1. రేపు ఇక్కడికి ............... (రా) మనిషి నా స్నేహితుడు.
2. రమ నిన్న ............... (తిను) పండు పేరేమిటి?
3. పిల్లలు ఇప్పుడు ............... (రాయి) పరీక్ష ఎప్పుడు పూర్తి అవుతుంది?
4. రేపు ............... (చెయ్యి) పని యివ్వాళే చెయ్యండి.
5. ఎల్లుండి రమ ............... (తే) ఉంగరం నీకిస్తాను.
6. శారద మొన్న ................ (చూడు) సినిమా నేనివ్వాళ చూశాను.
7. నిన్నటి పరీక్షలో ................ (పాసుకా) వాళ్ళు ఎంతమంది?
8. ఇప్పుడు వినోద్ ............... (కొను) కారు ఎవరికోసం?
9. ఇందాక రమ ............... (కూర్చో) కుర్చీ ఎక్కడుంది?
10. ఇప్పుడు నువ్వు రవి దగ్గర్నించి ............... (తీసుకో) డబ్బులో సగం నాకు కావాలి.
11. రేపు మన పని ............... (జరుగు) అవకాశం ఉందా?
12. నిన్న కుర్చీ మీదినించి కింద .............. (పడు) అబ్బాయికి చెయ్యి నెప్పి తగ్గిందా?

**b.** Tick the correct forms.

1. శర్మ ............... పుస్తకాలు ఎవరూ చదవలేదు. (చదివినన్ని/చదివినంత)
2. కమల ............... మంచినీళ్ళు నువ్వు తాగుతావా? (తాగినన్ని/తాగినంత)
3. ఆమె ............... పని నువ్వెప్పుడు చేస్తావు? (చేసినన్ని/చేసినంత)
4. ఆ సీసాలో .............. పంచదార తీసుకురా! (ఉన్నన్ని/ఉన్నంత)

**c.** Combine the following pairs of sentences.

1. శర్మ పాఠం చదువుతున్నాడు. అప్పుడు వాన కురిసింది.
2. కమల నిద్రపోయింది. అప్పుడు రమ వచ్చింది.
3. రవి ఉంగరం తెచ్చాడు. అప్పుడు ఎవరూ లేరు.
4. శారద రేపు వస్తుంది. అప్పుడు నీ పుస్తకం తీసుకోస్తుంది.
5. రమ పాట పాడుతున్నది. అప్పుడు పిల్లలు గొడవ చేశారు.

**d.** Combine the following pairs of sentences using adverbial participles.

1. సాయంత్రం శర్మ అన్నం తింటాడు. నిద్రపోతాడు.
2. పద్మ పాట పాడింది. భోజనం చేసింది.
3. కమల స్కూలుకు రాలేదు. సినిమాకు వెళ్ళింది.
4. శారద బాగా చదవలేదు. పరీక్షకు వచ్చింది.
5. పిల్లలు గొడవ చెయ్యటంలేదు. కూర్చున్నారు.
6. రవి భోజనం చెయ్యలేదు. ఇక్కడికి వచ్చాడు.
7. శర్మ చదవటంలేదు. పడుకున్నాడు.
8. మోహన్ ఆలోచించాడు. రాస్తున్నాడు.
9. ఆయన యివ్వేళ మా ఇంటికి రావటంలేదు. మీ ఇంటికి వస్తున్నారు.

**e.** Answer the following questions as shown in the model.

**Model (i)** నువ్వు కమలతో ఎప్పుడు మాట్లాడ్తావు?
ఇదుగో, ఇప్పుడే మాట్లాడబోతున్నాను.

1. శర్మా! నువ్వెప్పుడు రవిని డబ్బడుగుతున్నావు?
2. రమా! నేను చెప్పిన పని ఎప్పుడు చేస్తావు?
3. మీరందరూ మా ఇంటికి ఎప్పుడు వస్తారు?

**Model (ii)**

రమ యివ్వేళ మాట్లాడుతుందా?
రమ యివ్వేళ మాట్లాడేటట్లులేదు.

1. రవి యివ్వేళ ఇక్కడికి వస్తున్నాడా?
2. పద్మ రేపు పుస్తకం తెస్తుందా?
3. ఆమె ప్రతి రోజూ రవికి డబ్బు ఇస్తున్నదా?
4. వాళ్ళు రేపు మనకు కాఫీ యిస్తారా?
5. ఈ సంవత్సరం గిరిజ పాసవుతుందా?
6. రోజూ వాళ్ళకు క్లాసులు జరుగుతు-న్నాయా?
7. ఇవ్వేళ సుశీల పాట పాడుతుందా?

**Model (iii)** **Answer the questions given in model (ii), in affirmation:**

**Eg.** కమల యివ్వేళ మాట్లాడుతుందా?
కమల యివ్వేళ మాట్లాడేటట్లుంది.

**f.** Answer the following questions as shown in the model using cue words.

**Model (i)** శర్మ ఎప్పుడు వస్తాడు? (నువ్వు-అన్నం తిను)
శర్మ నువ్వు అన్నం తినేలోగా వస్తాడు.

1. సరళ ఎప్పుడా పని పూర్తి చేస్తుంది? (నువ్వు-రా)
2. నువ్వు అన్నం ఎప్పుడు తింటావు? (రవి-డబ్బు తే)
3. రైలెప్పుడు వస్తుంది? (టిక్కెట్లు-ఇవ్వు)

**Model (ii)** సుబ్బారావు ఇప్పుడు పాడాలా? (నువ్వు-పాఠం చదువు)
సుబ్బారావు ఇప్పుడు పాడక్కర్లేదు. నువ్వు చదివింతర్వాత పాడాలి.

1. ప్రసాద్ ఇప్పుడు మాట్లాడాలా? (నువ్వు-లే)
2. రవి ఇప్పుడు చదవాలా? (నేను-పాఠం రాయి)
3. శర్మ యిప్పుడు వెళ్ళాలా? (వాళ్ళు-పిలు)

**g.** Respond to the following sentences as shown in the model.

**Model** రమ ఆ పూలు కొయ్యదు. (కమల)
రమ కొయ్యని పూలను కమల కోస్తుంది.

1. రవి నిన్న కొన్ని విషయాలు ఆలోచించలేదు. (మేం)
2. శారద ఆ పుస్తకాలు చదవదు. (నేను)
3. గోపి పెసరట్లు అన్ని తినలేదు.(సరోజ)
4. రమ ఈ కుర్చీలో కూర్చోదు. (రవి)
5. నేను ఆ బ్రెడ్డు కాల్చను. (విమల)

**h.** Change the following sentences as shown in the model.

**Model** శర్మా రవీ మంచివాళ్ళు.
శర్మ ఎంత మంచివాడో రవి అంత మంచివాడు.

1. నీ పుస్తకం నా పుస్తకం పెద్దవి.
2. సుగుణా విమలా బాగా పాడ్తారు.
3. మైసూరూ బెంగుళూరూ చల్లగా ఉంటాయి.
4. పార్వతీ మాధవీ చాలా లావుగా వున్నారు.

**i.** Rewrite the following words in FIVE related pairs.

**Eg.** తల్లి–తండ్రి; పో–వెళ్ళు.

| | | | | |
|---|---|---|---|---|
| ఇవ్వాళ | తెలియజెయ్యి | మబ్బు | మరదలు | వెల్లడించు |
| వదిన | సంచీ | నేడు | వాన | బుట్ట |

**j.** Match the following.

| A | B |
|---|---|
| 1. నేను మాట్లాడినకొద్దీ ఆయనకు కోపం వచ్చింది. | నేను మాట్లాడాను. అందుకే ఆయనకు కోపం వచ్చింది. ( ) |
| 2. నేను మాట్లాడటంతో ఆయనకు కోపం వచ్చింది. | నేను మాట్లాడుతున్నప్పుడు ఆయనకు కోపం వచ్చింది. ( ) |
| 3. నేను మాట్లాడుతూ ఉండగా ఆయనకు కోపం వచ్చింది. | నేను ఎంత మాట్లాడానో ఆయనకు అంత కోపం వచ్చింది. ( ) |

**k.** Build up the conversations as shown in the model.

**Model**

శర్మ : ప్రసాద్ ఎప్పుడు బెంగుళూరు వెళ్ళాడు? (నెల)
రవి : వెళ్ళి నెల రోజులైంది
శర్మ : మళ్ళీ యిప్పుడు వెళ్ళదలచుకున్నాడా?
రవి : ఆ! రేపు వెళ్ళబోతున్నాను అని చెప్పాడు.

1. రవి : ప్రసాద్ ఇక్కడికి ఎప్పుడు వచ్చాడు?(సంవత్సరం)
వేణు: ..........................
రవి : ..........................
వేణు: ..........................

2. పద్మ : కమల రేడియోలో ఎప్పుడు పాడింది? (వారం)
రమ : ..........................
పద్మ : ..........................
రమ : ..........................

3. ప్రసాద్ : మాష్టరుగారు ఎప్పుడు పరీక్ష పెట్టారు? (రెండు వారాలు)
సుగుణ : ..........................
ప్రసాద్ : ..........................
సుగుణ : ..........................

## VOCABULARY

| | | | |
|---|---|---|---|
| అరుచ్ | shout (v.) | కంగారు | confusion |
| మొరుగు | bark (v.) | కంగారుపడు | confuse (v.intr.) |
| అర్థం | meaning | లెక్క | mathematical problem; a stet. |
| గమ్మత్తు | funny | | |